"పోలీసు డిపార్టుమెంటుకి ఎప్పుడూ హడావిడే. ఎప్పటికైనా సాహసంతోకూడిన వుద్యోగం. కర్తవ్యం స్నేహభావాన్నికూడా గుర్తించనీయదు."

# ★ కర్తవ్యం

• చిట్టిబాబు •

అప్పుడే స్టేషన్‌లో రైలు ఆగింది. బ్లూనూట్‌లో వున్న ఆఫీసరుభార్య భర్త మాగజైను చదవటంలో మునిగివుంటే తాను పోర్టరుతో బేరమాడుతోంది. మాట లింకా పూర్తవకముందే రైలు సాగిపోతోంది. కనకిదేం సంబంధం లేనట్టు భాను, "హిగిన్‌బాథమ్స్ బుక్‌స్టాల్స్" ముందర కుర్చీలో కూర్చుని ఠాగూరు "నేషనలిజం" చదువుకుంటున్నాడు. అతని విశాలఫాలస్థలం మీదకు వ్రాలిన ఆ వుంగరాలజుట్టు, అందంగాను, విశాలంగాను వున్న ఆ నేత్రాలు ప్రతివాళ్లను అతనెవరో తెలుసుకోవాలనుకునేటట్టు చేస్తూవుంటయి. ఆ తెల్లటి ఖద్దరు చొక్కా పైజామాలే అతని మామూలు వేషం.

అతడీ మధ్యనే మద్రాసునుంచి దసరా సెలవులకిక్కడికి వచ్చాడు. జాతీయవిద్యార్థిసంఘంలో యాక్టివ్ మెంబరవటంచేత జాతీయసాహిత్యం అంతా ఆ బుక్‌స్టాల్‌లోనే, పుస్తకాలు కొనకుండా, చదువుకుంటూ వుంటాడు.

మళ్ళీ తిరిగి చదవబోయే ముందర, ఒకాయన తనవైపుకు వస్తూండటం భాను గమనించాడు. ఆయనొక తెల్లపంచె, తెల్లచొక్కా తొడుక్కున్న మధ్యవయస్కుడు. వంటిమీద చాకొలేటు రంగుకోటుకూడా వుంది. రాజకిరీటపు ముద్రలున్న బంగారుగుండీలు సూర్యరశ్మిలో మెరమెర మెరుస్తున్నాయి.

విచిత్రమైన వుత్సాహంతో ఆయన భానువంక చూస్తున్నాడు. కొద్దిసేపటికి, కష్టంమీద భాను ఆయన్ని గుర్తించి,

"ఏమండోయ్, మామయ్యగారు! ఎక్కడనుంచి రావటం? కులాసానా?" అని అడిగాడు.

"ఆహా! ఇదే మద్రాసునుంచి రావడం."

"మీరు కర్నూలులో ఉండటం లేదూ?"

"ఈ మధ్యనే మద్రాసుకు ట్రాన్స్‌ఫరయ్యానోయ్."

"చాలాకాలానికి మిమ్మల్ని చూడటం సంతోషంగా వుంది. ఇంటికి వెడదాం రండి. నాన్నగారికి, అమ్మకి సంతోషంగా వుంటుంది."

"వీల్లేదు, భానూ! ఒక స్నేహితుడికి యివ్వాళ వాళ్ళింటికి వస్తానని ప్రామిస్ చేశాను. సాయంకాలం వస్తానులే మీ యింటికి. నాన్నగారిని అయిదింటికి యింట్లోనే వుండమను...ఏమీ అనుకోకు."

ఆయన వక జాలిచూపు చూసి వెనక్కి తిరిగాడు. ఆ కనుబొమ్మలమీద విచారం వుదయించింది. ఒకదీర్ఘనిశ్వాసం వదలి, తలవంచుకుంటూ వెళ్లిపోయాడు.

... ... ...

తల్లి రాబోయే అతిథికోసం పిండివంటలు చేస్తూ వుంటే, ప్రక్కనున్న కుర్చీపీటమీద భాను కూర్చునివున్నాడు.

"ఎందుకు వచ్చివుంటాడమ్మా?" భాను అడిగాడు.


తల్లి అతనికేసి తిరిగిచూచింది. వేసినప్రశ్నకు, తనకు యేమి సంబంధం లేనట్టు అతను కిటికీగుండా బయటకు చూస్తున్నాడు. ఆ చిరునవ్వు ముఖంలో చిలిపితనం నృత్యం చేస్తోంది.

అతని వుద్దేశం తల్లి గ్రహించింది.

"వాళ్ళమ్మాయి, నువ్వు పెళ్లియీడు దాటిపోతున్నారని ఆయన జడుస్తున్నట్టున్నాడు."

"నువ్వెప్పుడూ అంతే నమ్మా! నేనామాట అన్నానా?"

పిండివంటలయ్యాయేమో చూద్దామని భాను తండ్రి అక్కడికి వచ్చాడు. వాళ్ళ సంభాషణ ఆగిపోయింది.



బుద్ధికుశలతరో, జాగ్రత్తగా దాచుకొనుట మూలముగా
ఈ ఇంటియజమాని ఆయనకొనిన

# ప్రతి 10 ఇటుకలకు -ఇండియాదేశము ఐదు ఇచ్చినవి!

వాస్తవము. ఆ కట్టడములో మూడింట ఒకవంతు ఇండియా దేశమువల్ల లభించినది ఎందుకనగా తెలివిగల ఆ యింటి యజమాని తన అదనపు ఆదాయమును నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో ధాచుటకు నిర్ణయించినాడు. తాను దాచుకొనిన పైకముమీద ఆయనకు లభించినవడ్డీ ఇంటి నిమిత్తము ఆయన చెల్లించిన పైకములో నూటికి 50వంతులయ్యెను.

నేడు నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు ఏదైన ఇతర సురక్షితమైన పెట్టుబడికంటె మంచివడ్డీని ఇచ్చును

నేడు దాచుకొనగోరు ఏ మనిషియైనను అట్లు తానుదాచుకొను ప్రతి రూ. 10లు 12 సంవత్సరకాలములో రూ. 15లు కాగలదు ఈ విధమునతనభావి భాగ్యమునకు నిశ్చయముగా పునాదినివేయగలదు. పొదుపుచేయుచు డబ్బును కూడబెట్టుకొనుటకు ఇదియేసమయము. ఏలనుకనగా ఇప్పుడు సంపాదన ఎక్కువగానున్నవి. మీరుచేతనైనంతకూడబెట్టి

కొద్ది పైకములను దాచుకొన గలిగే వారు రూ. 5లకు ఒక సర్టిఫికెట్టునుకొనవచ్చును. లేక ఒక్కొక్కటి అ. 4 ల. 8 రూ 1 చొప్పున సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును. సర్టిఫికెట్టులను స్టాంపులను గవర్నమెంటువారిచే నియమింపబడిన అధికారముపొందిన ఏజెంటువద్దనైనను లేక, సేవింగ్సు బ్యూరోలలోను, పోస్టాఫీసులలోను దొరకును.

# నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులను కొనుడు

- ★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
- ★ నూటికి 4¼ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీని మీద ఇన్‌కమ్‌టాక్సు లేదు.
- ★ చేరినవడ్డీతోకూడ రెండు సంవత్సరముల తర్వాత డబ్బును పుచ్చుకొనవచ్చును (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు)

AAA 125



అయిదయ్యేటప్పటికి ఇంటి అలంకరణ పూర్తయింది.

ఆ చాకొలేటురంగు కోటాయన రిక్షాలోంచి దిగి లోపలికి వచ్చాడు.

"హలో మూర్తి! చాలా కాలానికి కలుసుకున్నాం" అంటూ భాను తండ్రి ఎదురువెళ్ళి కరస్పర్శ గావించాడు.

"నిన్ను చూడటం సంతోషంగా వుంది బ్రదర్" అన్నాడు మూర్తిగారు, యెంతో ఆదరంగా ఆయన ముఖంలోకి చూస్తూ.

స్నేహితులిద్దరూ లోపలికి వెళ్ళారు. భాను వాళ్ళ ననుసరించాడు. కొద్దిసేపటికి భాను తల్లి ఫలహారాలు ప్లేట్లలో తీసుకువచ్చి డ్రాయరు మీదపెట్టి తనుకూడా ఒక కుర్చీలో కూర్చుంది.

ఇవన్నీ చూసి ఒక దీర్ఘ నిశ్వాసం వదిలాడు, యెవరూ చూడకుండా. చుట్టం కాకపోయినా, కుటుంబంలో ఒకరిమాదిరి ఆయన్ని చూడటం వాళ్ళందరికీ అలవాటే.

"వదినెగారు పిల్లలుఅంతా క్షేమంగా వున్నారా? అన్నయ్యగారు!" అని అడిగింది భానుతల్లి.

"అంతా క్షేమంగానే వున్నారమ్మా. వాళ్ళందరికీకూడా మిమ్మల్ని చూడాలని వుంది. కాని మా వుద్యోగం యిటేమీ సందర్భాన్ని నివ్వటం లేదు. పోలీసు డిపార్టుమెంటుకి యెప్పుడూ హడావిడే. ఎప్పటికైనా సాహసంతో కూడిన వుద్యోగం, కర్తవ్యం స్నేహభావాన్ని కూడ గుర్తించనీయదు."

భాను కీ సంభాషణతో యేం సంబంధం లేకపోయింది. అతనేదో ఆనందకరమైన భవిష్యత్తును గురించి వుత్సాహంతో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు.

"వాని స్వభావమే అంత కాని, ముందు ఫలహారం కానీ" అన్నాడు భాను తండ్రి.

"నాకంత ఆకలికూడా లేదు బ్రదర్. ఇప్పుడే మీ యింటికి వస్తూ దారిలో టిఫిన్ తీసుకొని వచ్చాను". ఆయన లోపల ఏదో చాలా బాధపడుతున్నట్టుంది. ఆ చూపులు చాలా విచారంగా కనిపిస్తున్నాయి. ఆయన గంభీరంగా మాట్లాడటం మొదలుపెట్టాడు. "బ్రదర్! నీకు నిజం చెప్తున్నాను. ఒక్కొక్కసారి ఆవుసరంమీద తప్పనిసరిగా మేము చేసే కృత్యాలు మమ్మల్ని శాంతంగా కొన్నాళ్ళవరకూ నిద్రాహారాలు జరపనివ్వవు. కర్తవ్యం మమ్మల్ని యిట్లా అమానుషంగా తయారుచేస్తోంది. ప్రాణాల్నికూడా అర్పించటానికి సిద్ధమయ్యే స్నేహితుల్ని బాధించేట్టు చేస్తుంది".

ఈ మాటలంటూ తన్నుతాను ఆపుకోలేకపోయాడు. ఆయన కళ్ళవెంబడి రెండశ్రుధారలు కారినై. భాను, అతని తల్లిదండ్రులు, మూర్తిగారి యీ అసాధారణప్రవర్తనకు స్తంభించిపోయారు.

"కాని......కాని యివ్వాళకూడా యింకో కృత్యం నేను చెయ్యాలని దైవనిర్ణయం, నా జీవితంలో యిదే చివరిదేమో ననుకుంటాను" అన్నాడు మూర్తిగారు.

అతఃపు మీద ఆయన ధైర్యం తెచ్చుకుని కుర్చీలోంచి లేచి నిలబడ్డాడు. మిగతావాళ్లు కూడా ఆయనతోపాటు లేచి నిలబడి, స్వప్నమా అన్నట్లు ఆయనవంక చూస్తున్నారు.

ఆయన నెమ్మదిగా భానువైపుకు నడిచి, అతని కళ్ళలోకి చూస్తూ భుజంమీద తట్టి:

"నిన్నిప్పుడు అరెస్టుచేస్తున్నాను భాను! కారణం నీకు తెలుసు" అన్నాడు.